# దేశానికే ఆదర్శంగా కేసీఆర్ పాలన



గోదావరిఖని: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- రామగుండంలో గులాబీ జెండా ఎగురవేయాలి
- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 2: దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, సంక్షేమ పథకాలు ఇందుకు నిదర్శనమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. 25వ డివిజన్ చంద్రబాబు కాలనీ వినాయక మండపం వద్ద కాంగ్రెస్ నుంచి బండ రాజయ్య, పాతపెల్లి మల్లయ్య, సంతోష్, లాలయ్య, గుర్రం సౌందర్య, ముక్కెర భారతి, నీలం మధునమ్మ, మణెమ్మ, కిషన్, రాజేశ్వరి, తిరుమల, బొడ్డు శారద, భీముని నిర్మల, స్వరూప, సందీప్, రాము, శేఖర్, తిరుపతి, బర్ల లక్ష్మీ, తాటి తిరుమలతోపాటు 200 మంది బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు నీలం భిక్షపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చందర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలంతా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నరు. మన బతుకులు బీఆర్‌ఎస్ పార్టీతోనే మారుతాయని తెలంగణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అడప శ్రీనివాస్, తాటి మధు, పున్నం శశికుమార్, ఉప్పలయ్య, వెంకన్న, సదానందం తదితరులున్నారు.

**బీఆర్‌ఎస్‌లోకి 40మంది యువకులు**

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 2 : 17వ డివిజన్‌కు చెందిన పోలవేని రమేశ్ ఆధ్వర్యంలో 40 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ సాగంటి శంకర్, అధ్యక్షుడు మేడి సదయ్య, టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రమేశ్‌తోపాటు 40మంది యువకులకు కోరుకంటి చందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి గోపాల్‌రావు, కోంద్ర స్టాలిన్‌గౌడ్, గూడెల్లి రాంచందర్, దాసరి శ్రీని వాస్, దాసరి బాలరాజు, పార్టీలో చేరిన యువకులు ధర్మారావు, సాగర్‌రెడ్డి, గోపీనాథ్, కిషోర్, బొల్లం రాజు, మహేందర్, కత్తెరశాల పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం**

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 2: బీఆర్‌ఎస్ నాయకులు ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు లక్ష్యంగా ఆటోనగర్, మేడిపల్లి సెంటర్‌లోని దుకాణాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇక్కడ ఎన్టీపీసీ బీఆర్‌ఎస్ నాయకులు ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శంకర్, మడుపు వంశీ, మెట్టుపల్లి అనిల్‌రావు, వొల్లాల మల్లేశ్, కంది సతీశ్, వీరాలాల్, చింతల సత్యం, చింతల శంకర్, మామిడాల శంకర కేవీ చందు, ఊడం మల్లేశ్, ఎర్రోళ్ల కుమార్ ఉన్నారు. అలాగే రామగుండం పట్టణం 20వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు బదావత్ సారయ్య నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం జరిగింది. డివిజన్‌లోని రహమత్‌నగర్, శివాజీనగర్, నూర్‌నగర్, రైల్వేస్టేషన్ ఏరియాలో ఓటర్లను కలిసి కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.



యైటింక్లయిన్ కాలనీ : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కోరుకంటి చందర్



జ్యోతినగర్ (రామగుండం) : ప్రచారం చేస్తున్న బీఆర్ఎవ నాయకులు

## ఓసీపీ-3 సమస్యలు పరిష్కారించాలి

- టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 2 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో నెలకొనియున్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. గురువారం ఓసీపీ-3 ప్రాజెక్టులో ఆయన పర్యటించి కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులు ఆయన దృష్టికి తీసుకవచ్చిన సమస్యపై స్పందిస్తూ ప్రాజెక్టు ప్రధాన గేటు ముందు ప్రమాదాకరంగా ఉన్న స్పీడు బ్రేకర్లను తొలగించాలని కోరారు. 100టన్ డంపర్ పార్కింగు యార్డులో నీటి సౌకర్యం కల్పించాలని, క్లీనింగ్ కోసం సింటెక్స్ ఏర్పాటు చేయాలని, డంపర్ క్యాబిన్ క్లీనింగ్ వ్యాకుమ్ క్లీనర్ అందుబాటులో ఉంచాలని, సర్వే రూంపై వున్న సింటెక్స్ లీక్ అవడం వల్ల నీరు రూంలో చేరి అపరిశ్రుభంగా మారుతుందని తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ యాజమాన్యం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ఫిట్ కార్యదర్శి కొంగర రవీందర్, ఆకుల రాజయ్య, గజ్జి ఓదేలు, ఎల్కపల్లి సదయ్య, అబ్బిడి శ్రీనివాస్ రెడ్డి, కొండయ్య, కర్క శ్రీనివాస్, బాలయ్య, చల్లా శ్రీనివాస్ ఉన్నారు.

## గుడుంబా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గుడుంబా, అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మెపుతున్నట్లు రామగుండం ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుంకరి రమేశ్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ నుంచి ఇప్పటి వరకు రామగుండం ఎక్సైజ్ అధికారులు చేపట్టిన సోదాలు, పట్టుబడి సామగ్రిని వెల్లడించారు. 59 గుడుంబా కేసులు, ఒక గంజాయి కేసు , 34 అక్రమ మద్యం కేసుల నమోదు చేసి 59మందిని, కొంతమంది అనుమానితులను తహసీల్దార్ల వద్ద బైండోవర్ చేశామన్నారు. 328 లీటర్ల గుడుంబా సీజ్ చేసి 8,050 లీటర్ల బెల్లం పానకం ధ్వసం చేశారన్నారు. మహారాష్ట్రలోని వీరూర్ నుంచి రైళ్లలో అక్రమంగా తరలిస్తున్న 2 కిలోల గంజాయి, 219కిలోల పటికను పట్టుకొని కేసులు చేశామని వివరించారు. బెల్ట్‌షాపులపై 34 కేసులు, అక్రమ మద్యం వ్యాపారులను బైండోవర్ చేసినట్లు వివరించారు.



స్క్వాడ్ టీమ్ అధికారులకు సూచనలు చేస్తున్న వ్యయ పరిశీలకులు, నోడల్ ఆఫీసర్

## ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లకు అవగాహన

జ్యోతినగర్, నవంబర్ 02: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లకు రామగుండం ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకుడు అశోక్‌కుమార్, ఎన్నికల నోడల్ ఆఫీసర్ తిరుపతి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఎన్టీపీసీలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వారు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీ, నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువుల సీజ్ చేసేందుకు సంబంధించిన సూచనలు, ఎన్నికల అభ్యర్థులకు సంబంధించిన ఖర్చుల లెక్కింపుపై సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా వారి విధుల అధికారాలు, పరమితులను వివరించారు. ఇక్కడ ఫైయింగ్ స్క్వాడ్ టీమ్, స్టాటిక్ సర్వైనలెన్స్, వీడియా సర్వైనలెన్స్, వీడియా వ్యూయింగ్ టీమ్‌ల అధికారులు ఉన్నారు.

## రామగుండం లయన్స్ క్లబ్‌కు 'స్టార్' అవార్డు

కోల్‌సిటీ, నవంబర్ 2: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండంకు అరుదైన గౌరవం దక్కింది. మూడు నెలలుగా అందిస్తున్న ఉత్తమ సేవలకు 'స్టార్' అవార్డు వరించింది. ఈ మేరకు గురువారం కరీంనగర్ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ ఉమ్మడి జిల్లా రీజనల్ డిస్టిక్ గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి చేతుల మీదుగా అవార్డును క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి అందుకున్నారు. కాగా, గత మూడు నెలల వ్యవధిలో రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినందుకు గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు విజయలక్ష్మీ మాట్లాడుతూ క్లబ్ సీనియర్ సభ్యుల ప్రోత్సాహం ఉండటం వల్లనే సాధ్యమైందనీ, తమ సేవలను గుర్తించి ఈ స్టార్ అవార్డును అందుకోవడం ఎప్పటికీ మర్చిపోలేననీ, ఈ అవార్డు మరింత బాధ్యత పెంచినట్లుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కళావతి, ఉపాధ్యక్షులు జయప్రద, కోశాధికారి మనీషా అగర్వాల్, ఉమారాణి పాల్గొన్నారు. కాగా, అవార్డు రావడం పట్ల స్థానిక క్లబ్ సీనియర్ ప్రతినిధులు మినేశ్ నారాయణన్ టండన్, ప్రమోద్‌కుమార్, తానిపర్తి గోపాల్ రావు, గంగాధర్, తిలక్ చక్రవర్తి, రామస్వామి, రవీంద్ర చారి, ఎల్లప్ప, రాజేందర్, వెంకటేశ్వర్లు, మనోజ్‌కుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు.



అవార్డు అందుకుంటున్న క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి

## ఏసీపీ విచారణ

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 2 : గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపల్లిలో బుర్ర ముత్యాలుగౌడ్ పై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్ రావు గురువారం గ్రామంలో విచారణ చేపట్టారు. టౌన్ సీఐ సూరం వేణుగోపాల్ తో కలిసి గ్రామంలో ఘటన జరిగిన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి బాధితుడు కండె లక్ష్మయ్య, ప్రత్యక్ష సాక్షులను పిలిపించి విచారణ చేపట్టారు. అక్టోబర్ 19న గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించే కండె లక్ష్మయ్యను అదే గ్రామానికి చెందిన బుర్ర ముత్యాలు గౌడ్ కులం పేరుతో దూషించాడని బాదితుడు ఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా సీఐ కేసు నమోదు చేశారు. ఏసీపీ గ్రామానికి వచ్చి బాధితుడితో పాటు సాక్షులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కేసు నమోదు మేరకు విచారణ చేపట్టామని తెలిపారు. విచారణ నివేదికన పై అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. విచారణలోఎస్సై చంద్రశేఖర్, గ్రామస్తులు బూడిద సమ్మయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వీరాస్వామి గౌడ్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి డైరెక్టర్‌ను కలిసిన సివిల్ కాంట్రాక్టర్లు

గోదావరిఖని, నవంబర్ 2: సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ మాన్యువల్-2023 సవరణలు చేయాలని, పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరుతూ సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11 ఏరియాల ప్రతినిధులు గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్) బలరాంను కలిసి వినతి పత్రం అందజేశారు. సివిల్ కాంట్రాక్టర్లలో అధిక శాతం చిన్న చిన్న పనులు చేసుకునే వారే ఉన్నారని, నూతన మాన్యువల్-23 వల్ల వారిపై ఆర్థిక భారం పడుతుందని వివరించారు. కార్యక్రమంలో సివిల్ జీఎం సూర్యనారాయణ, 11 డివిజన్ల అధ్యక్షులు కనుకుల మొండయ్యతోపాటు ఆయా ఏరియాల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.